# విజయం


అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

పేజీలు : 08

శనివారం /జులై 01 / 2023

https://vijayamdaily.com






# కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం

- పోడు భూముల పట్టాల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని
- నేటి నుంచి పోడు గోడుకు వీడ్కోలు
- రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఎకరాలకు పట్టాలు
- ఉమ్మడి జిల్లాలో 50,595 మంది పోడు రైతులకు 1,51,195 ఎకరాలు పంపిణీ చేస్తున్నాం
- ఆర్థిక శాఖమంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్
- పోడు భూమి పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు హరీష్ రావు, పువ్వాడ

వివరాలు 02లో..

(భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్)

సీఎం కేసీఆర్ పాలనలో గిరిజనులకు స్వర్ణయుగం వచ్చిందని, వేలాధి మంది గిరిజన కుటుంబాలకు వెలుగులు నింపిన ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమేనని రాష్ట్ర అర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గత ప్రభుత్వాల హాయంలో గిరిజనులు పోడు భూమి కోసం అధికారులతో రోజు పంచాయతీ జరిగేదని, గిరిజనులు బిక్కుబిక్కుమంటూ పోడు వ్యవసాయం చేసుకునేవారని అన్నారు.

## ఖమ్మం సభతో
# బీఆర్ఎస్‌కు సమాధే

- ఖమ్మం గడ్డపై కారు పంచర్ ఖాయం
- నేను, భట్టి రెండు కండ్లు అయితే శీనన్న మూడోవ కన్ను
- మా సత్తా ఏంటో చూపిస్తాం
- మూడు లక్షల మంది కంటే ఎక్కువ వస్తారు
- పాత, కొత్త లేకుండా నాయకులందరం కలిసి సాగుతాం
- సమన్వయ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



వివరాలు 02లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

"ఖమ్మం సభతో బీఆర్ఎస్ పాలనకు సమాధి కడతాం. మా సీనన్న మూడో కన్నులాంటివాడు..శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో...బీఆర్ఎస్ పరిస్థితి కూడా అంతే" అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పొంగులేటి చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుందని అన్నారు. తెలంగాణ జన గర్జన సభ సాక్షిగా బీఆరెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. జూలై 2న ఖమ్మంలో జరిగే రాహుల్ సభ ఏర్పాట్ల పరిశీలన కోసం శుక్రవారం ఖమ్మం వచ్చిన రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఖమ్మం వేదికగా కాంగ్రెస్ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తుందని చెప్పారు.

## గిరిజనుల కంటిలో
# వెలుగులు

- పండుగ వాతావరణంలో పోడు పట్టాలు పంపిణీ
- ఎన్నో ఏళ్ల పోడు సమస్యకు చరమగీతం
- జిల్లాలో 6589 మందికి 13139.03 ఎకరాలు పంపిణీ
- తెలంగాణా పై కేంద్రం కుట్రలు గిరిజన పక్షపాతి కేసీఆర్
- ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలి
- ఖమ్మం పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో లోక్ సభ లీడర్ నామ

వివరాలు 06లో..

ఖమ్మం, జూన్ 30 (విజయం న్యూస్): ఖమ్మంలో శుక్రవారం పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది.







# ఖమ్మం సభతో బీఆర్ఎస్‌కు సమాధే

**మొదటి పేజీ తరువాయి..**

బీఆర్ఎస్ ఎన్ని అడ్డుగోడలు పెట్టినా కాంగ్రెస్ కార్యకర్తలు వాటినిపడగొట్టి ఖమ్మం సభకు హాజరవుతారని అన్నారు. పార్టీలో పాత, కొత్త లేకుండా నాయకులందరం కలిసి ముందుకు సాగుతామని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "ఖమ్మంలో 10కి 10 సీట్లు గెలిపిస్తే...రాష్ట్రంలో 80కి పైగా సీట్లు గెలిపించే బాధ్యత మాది. రాష్ట్రంలో కాంగ్రెస్ ను గెలిపించి సోనియా గాంధీకి జన్మదిన కానుక ఇస్తాం. ఖమ్మం గడ్డపై కారు గుర్తు ఉండదు.. బంగాళాఖాతంలో కలిపేస్తాం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో గత నాలుగైదు నెలలుగా చర్చలు జరిపామన్నారు. కార్యకర్తలు, అభిమానులతో చర్చించాకే ఆయన నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఖమ్మం జిల్లాకు భట్టి విక్రమార్క, రేణుక రెండు కళ్లని.. పొంగులేటి మూడో కన్ను అని అన్నారు రేవంత్. తనకు కష్టమైనా, నష్టమైనా వారి అభిమానుల అభిప్రాయం మేరకు కాంగ్రెస్‌లో చేరాలని పొంగులేటి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. జులై 2న ఖమ్మం సభ వేదికగా సమరశంఖం పూరించాలని అధిష్ఠానం ఆదేశాలు ఇచ్చింది. అందుకే మేమంతా ఇక్కడకు వచ్చాం..ఏర్పాట్లను ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లపై కాంగ్రెస్ సంతృప్తి వ్యక్తం చేస్తోందన్నారు. టికెట్లు ఇవ్వనందుకే పొంగులేటి కాంగ్రెస్ లోకి వెళుతున్నాడని కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ స్పందించారు. ఆనాడు చంద్రబాబు పదవి ఇవ్వకపోతేనే కదా మీ అయ్య టీడీపీని వీడింది అని కేటీఆర్ కు రేవంత్ రెడ్డి చురకలు అంటించారు. "నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి సాయంగా ఉండేందుకు 1500 బస్సులు సభ కోసం తీసుకోవాలనుకున్నారు. కానీ ఒంటికన్ను శివరాసన్ బస్సులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని తెలిసింది. సభకు డబ్బులు కట్టి బస్సులు అడిగితే ఇవ్వట్లేదు. బస్సులు ఇచ్చినా ఇవ్వకపోయినా... ఏదీ లేకపోతే నడుచుకుంటూనైనా ఇక్కడి ప్రజలు సభకు వస్తారు..మీరు అడ్డుగోడలు కడితే దూకి వస్తారు.... మీరే అడ్డు వస్తే తొక్కుకుంటూ వస్తారు.సీఎం కేసీఆర్ కు నేను సవాల్ విసురుతున్నా..బీఆరెస్ సభ కంటే ఎక్కువ మంది సభలో కదం తొక్కుతారు.కావాలంటే లెక్క కట్టుకో" అని కేసీఆర్ కు రేవంత్ రెడ్డి సవాలు విసిరారు. ఇంటలిజెన్స్ అధికారులు



వీడియోలు తీసి కేసీఆర్ కు పెట్టాలని చెప్పారు. జులై 2న ఢిల్లీ ఖమ్మం వైపు చూస్తుందన్నారు. పొంగులేటి కాంగ్రెస్ లో చేరుతున్నారనే కేసీఆర్ ప్రగతి భవన్ నుంచి కదిలారని అన్నారు. భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి వెయ్యి కిలోమీటర్లు నడిచారని అందుకే కేసీఆర్ పోడు పట్టాలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. సచివాలయానికి రాని కేసీఆర్ ను ప్రజల బాట పట్టించామన్నారు. ఎలక్షన్ శాంపిల్ కోసమే కేసీఆర్ పోడు పట్టాలు ఇస్తుండు...అసలు ఈ ప్రభుత్వమే శాంపిల్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ఈ గవర్న మెంటే శాంపిల్ గవర్నమెంట్ అని.. కేసీఆర్ ది ఆరంభ శూరత్వమన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజున తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని.. మరో పదేళ్ల కాంగ్రెస్ అధికారంలో ఉంటదన్నారు రేవంత్. అధికారంలోకి రాగానే నూటికి నూరుపాళ్లు ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామన్నారు రేవంత్ రెడ్డి.

**తెలంగాణ సమాజం కోసమే**

**భట్టి పాదయాత్ర: రేవంత్ రెడ్డి**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్ కోసం కాదని.. తెలంగాణ సమాజం కోసమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా తల్లంపాడు వద్ద పాదయాత్ర శిబిరంలో భట్టి విక్రమార్కతో శుక్రవారం రేవంత్ భేటీ అయ్యారు. అభివృద్ధి పేరుతో సీఎం కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు చేస్తున్నారని.. ఈస్ట్‌మన్ కలర్‌లో ప్రజలకు చూపిస్తున్న భ్రమలను పాదయాత్ర ద్వారా భట్టి ప్రజల దృష్టికి తీసుకెళ్లారన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో చూసిన సమస్యలు, వాటి పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోగా ఉంటుందన్నారు. భట్టితో భేటీ అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడారు. "ఖమ్మంలో జన గర్జనసభ ఏర్పాట్లపై సమీక్షించేందుకు ఇక్కడకు వచ్చాం. సభ ఏర్పాట్లపై భట్టి సలహాలు, సూచనలు తీసుకున్నాం. జులై 2న జరిగే సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతారు. ఖమ్మం వేదికగా కాంగ్రెస్ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తాం. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలు సభకు హాజరవుతారు. జనగర్జన సభకు జిల్లా ప్రజల నుంచి వచ్చే స్పందనను అందరూ చూస్తారు అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం



**మొదటి పేజీ తరువాయి..**

పోడు రైతుల సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పోడు పట్టల పంపిణీ ని రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా పంపిణీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ సుగుణ ఫంక్షన్ హాల్ నందు అర్హులైన పోడు రైతులకు ఆయా పట్టాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లాంఛనంగా పంపిణీ చేశారు. తొలుత సభలో నిన్న అకాల మరణం చెందిన వేద సాయిచంద్ మృతికి నివాళిగా రెండు నిమిషాల పాటు సభ మౌనం పాటించింది. కొత్తగూడెంలో 4541 మందికి గాను 15311.27ఎకరాలు, భద్రాచలంలో 6,515 మందికి గాను 16211.02 ఎకరాలు, ఇల్లందులో 12,347 మందికి గాను 36,588.37 ఎకరాలు, పినపాకలో 15962 మందికి గాను 52,438.39 ఎకరాలు, అశ్వారావుపేటలో 9,418మందికి గాను 25,817.15 ఎకరాలు, వైరాలో 1,812 మందికి గాను 4,826.40 ఎకరాలు జిల్లాలో మొత్తం 50,595 మంది పోడు రైతులకు 1,51,195 ఎకరాలు పంపిణీ చేశారు.ఆయా పట్టాలు పొందిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్, రైతు బంధు పథకాలను వర్తింపజేస్తుందని ప్రకటించిన మంత్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం అని, పోడు భూముల పట్టాల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, ఆయా పండుగ వాతావరణంలో జరుగుతున్నదన్నారు. మీకు ఎలాంటి భయం లేదు, పోడు గోడుకు వీడ్కోలు.. మీ వద్దకు ఇక ఏ అధికారి కూడా రాదని, రాష్ట్రం మొత్తం 4 లక్షల ఎకరాలకు పట్టాలు ఇస్తే, ఒక్క కొత్తగూడెం లో లక్షా 50 వేల ఎకరాలకు పట్టా. 55 వేల రైతు కుటుంబాలకు సగటున 3 ఎకరాలు వచ్చాయన్నారు. పట్టాలు అందుకోవడం వల్ల మీకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ధరణిలో మీ పేరు ఎక్కడం, మీ పాస్ బుక్ రావడం.. ఎకరాకు 10 వెలు రైతు బంధు డబ్బులు పడటం.. ఏ కారణంతో అయిన రైతు చనిపోయినా రైతు బీమా కింద 5 లక్షలు.. అటవీ అధికారుల వేధింపులు ఉండవన్నారు. మీ పై పెట్టిన కేసులు తొలగించేలా సీఎం వద్దకు తీసుకువెళతామని, వారసత్వ హక్కు భూమిపై వస్తుందన్నారు. పోడు పట్టాలు అందుకున్న వారికి ఇక విద్యుత్ కనెక్షన్, 24 గంటల ఉచిత విద్యుత్



సరఫరా, ఎరువులు, విత్తనాలు, పనిముట్లు సబ్సిడీపై పొందుతారని స్పష్టం చేశారు.. అకాల వర్షాలు పడితే ప్రభుత్వం అందించే పంట నష్టం, మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు తెచ్చామని, మీరు నేటితో అర్హత పొందారన్నారు. కోఆపరేటివ్ డైరెక్టర్ గా కావొచ్చు. బ్యాంకుకు వెళ్తే మీకు పాస్ బుక్ ద్వారా క్రాప్ లోన్ తెచ్చుకోవచ్చని, సీఎం కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగమన్నారు. గిరిజన తండాలు పంచాయతీలు చేస్తామని కాంగ్రెస్ మాట తప్పిందని, మా తండాల్లో మా రాజ్యం నినాదాన్ని సీఎం కేసీఆర్ నిజం చేశారన్నారు.బంజారాహిల్స్ లో బంజారా భవన్ వానలు వస్తే నాడు విష జ్వరాలు వచ్చేవని, మిషన్ భగీరథ తో, వైద్య సదుపాయాలతో ఎలాంటి సమస్యలు లేకుండా పోయాయన్నారు. గిరిజనుల ఇళ్లల్లో బాధలు చూసి సీఎం కళ్యాణలక్ష్మి ప్రారంభించి గిరిజనుల పిల్లల విదేశీ విద్య కోసం 20 లక్షల రూపాయలు, మీ భూములకు త్రీ ఫేజ్ కరెంట్ ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. 60 ఏళ్లలో 91 గిరిజన గురుకులాలు తెస్తే, 9 ఏళ్లలో 95 గురుకులాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, 10 శాతం రిజ్వేషన్ వల్ల అదనంగా 550 మంది పిల్లలు ఎంబిబిఎస్ సీట్లు పొందుతున్నారని, మంచి పని చేసే కేసీఆర్ కావాలా నిండా ముంచే కాంగ్రెస్ కావాలా ప్రజలు ఆలోచించాలని కోరారు. స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వనమా వెంటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వర రావు, హరిప్రియ, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# మెడికో విద్యార్థులకు మెడికల్ కళాశాల వరం

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)



ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి 100 సీట్లతో నిర్వహించనున్న కళాశాల తరగతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో పోడు భూమల పట్టాలను పంపిణీ అనంతరం హెలికాప్టర్ ద్వారా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం కు మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు ఖమ్మం చేరుకున్నారు. అనంతరం నేరుగా పాత కలెక్టరేట్ భవనంలో ఎర్పాటు చేయనున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి కొనసాగుతున్న ఆధునీకరణ పనులను మంత్రి హరీష్ రావు పరిశీలించారు. మెడికల్ కళాశాలలో కొనసాగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుకున్న సమయానికి పనులన్నీ పూర్తి చేసి సకాలంలో తరగతులు నిర్వహించేందుకు సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పాత కలెక్టరేట్ భవనం 5ఎకరాలు, ఆర్అండ్ బీ కార్యాలయం 3ఎకరాలు మొత్తం 8 ఎకరాల సువిశాల ప్రాంగణంలో కళాశాలను ఎర్పాటు చేశామని, ఈ విద్యా సంవత్సరం తరగతులు నిర్వహించేలా తగు చర్యలు చేపట్టామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వివరించారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం అనుమతి లభించిన దరిమిలా తరగతుల నిర్వహణకు అంతా సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు మేరుగైన వైద్యసేవలను అందించేందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని రకాలుగా మార్చేశారని, వైద్యులతో పాటు సిబ్బందిని నియమిస్తూ, నూతన హంగులను తీసుకొచ్చారని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యసేవల కోసం అనేక అత్యధిక అధునాతన పరికరాలను కూడా ప్రభుత్వాసుపత్రుల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వైద్యవిద్యార్థుల కోసం జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని, అది ఎంత సహాసమో అర్థిక శాఖమంత్రిగా నాకు తెలుసన్నారు. అంతటి గొప్ప నిర్ణయాన్ని తీసుకుని మెడికో విద్యార్థుల కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల ఉండటం వల్ల ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించే అవకాశం ఉంటుందన్నారు. మెడికల్ కళాశాలలో చదువుకునే విద్యార్థులందరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలను పొందే అవకాశం ఉందన్నారు. అలాగే ఖమ్మం మెడికల్ కళాశాలకు సంబంధించిన మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ ఏడాది 100 మంది విద్యార్థులతో కళాశాల ప్రారంభమవుతుందని, వచ్చేఏడాది నాటికి మరిన్ని సీట్లను పెంచి మెడికో విద్యార్థులను మరింత పెంచుతామన్నారు. వారి వెంట స్పెషల్ సీఎస్ రామకృష్ణ రావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్సీ రాములు నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, ఐటీడీవో పీవో గౌతమ్, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, డీఎంఅండ్ హెచ్వో మాలతీ ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర

# తెలంగాణ కోసమే

- కేసీఆర్ అభివృద్ధి భ్రమలను తొలగించిన యాత్ర
- పాదయాత్ర అంశాలే కాంగ్రెస్ మేనిఫెస్టోగా ఉంటాయి
- ప్రజల కష్టాలను భట్టి విక్రమార్క దగ్గర నుంచి చూశారు
- విలేకర్ల సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- పాదయాత్ర శిబిరం వద్ద భట్టి విక్రమార్కను కలిసిన పీసీసీ చీఫ్, మదుయాష్కి, మల్లురవి

ఖమ్మం ప్రతినిధి, జూన్ 30(విజయం న్యూస్)

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర చేసిందే తెలంగాణ ప్రజల కోసమని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలు భ్రమల్లోకి, మాయమాటలతో మాయచేసే ప్రయత్నం చేస్తున్నారని, ఆయన మాటలతో భ్రమలో ఉండిపోయిన ప్రజలను చైతన్యం కల్గించేందుకు, సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలను ఏలా దోపిడి చేస్తున్నారో చెప్పడం కోసం, ప్రజలు ఏలాంటి ఇబ్బందులకు గురి అవుతున్నారో తెలుసుకోవడం కోసమే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. ఖమ్మంజిల్లాలోని తల్లంపాడు వద్ద పాదయాత్ర శిబిరంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో ఆయన భేటీ అయ్యారు. ఆయన తో పాటు ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్, మాజీ ఎంపీ మల్లురవి తదితరులు భట్టిని కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మీడిమాతో మాట్లాడుతూ.. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ కోసం చేసింది కాదని.. తెలంగాణ సమాజం కోసం చేసిందని అన్నారు. అభివృద్ధి పేరుతో కేసీఆర్ ఈస్ట్ మన్ కలర్ లో చూపిస్తున్న భ్రమల్ని ఈ పాదయాత్ర పటాపంచలు చేసిందని



అన్నారు. భట్టి విక్రమార్క ఊరూరు తిరుగుతూ అక్కడ జరుగుతున్న తప్పిదాలను, నష్టాలను కేసీఆర్ చేతిలో మోసపోయిన బాధితులను భట్టి విక్రమార్క కలిసి.. వారికి భరోసా కల్పించాలరని అన్నారు. ఈ క్రమంలో కేసీఆర్ చేసిన అన్ని రకాల మోసాలను భట్టి విక్రమార్క ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగారని చెప్పారు. భట్టి విక్రమార్క చేసిన పాదయాత్ర.. కాంగ్రెస్ పార్టీకన్నా.. మొత్తం తెలంగాణ సమాజానికి మేలు చేసే పాదయాత్రగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభివర్ణించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణ ప్రజల సమస్యలకు ఒక జవాబును వెతుకుతుంది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో చూసిన సమస్యలు.. వాటి పరిష్కారమే.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోగా ఉంటుంది. భట్టి విక్రమార్క పాదయాత్రను కాంగ్రెస్ పార్టీకి మాత్రమే పరిమితం చేయడం లేదు.. నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు ప్రయోజనం చేసేదిగానే కాంగ్రెస్ పార్టీ చూస్తోంది. కచ్చింతగా ఈ పాదయాత్ర వల్ల పేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుక అవసరమైన ఆలోచన చేసేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డె నారాయణరావు, దుర్గప్రసాద్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన డీసీసీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు, మాజీ ఎమ్మెల్యేలు హాజరైయ్యారు.



## నూతన ఎస్ఐకు బీపీ నాయక్ శుభాకాంక్షలు

తల్లాడ జూన్ 30 (విజయం న్యూస్)

రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ కొత్తగా బోనకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బండారు సాయికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి పూల మొక్కను బహుకరించారు, శుభాకాంక్షలను అందజేశారు. అనంతరం ఇరువురు ఇష్టాగోష్టిగా పలు అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో బీపీ నాయక్ టీం సభ్యులు భూక్యా రమేష్ నాయక్, బాదావత్ సూర్య నాయక్, ముక్కాల కిషోర్, మరీదు మల్లేష్, భూక్య గోపి, గుగులోత్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ డైరెక్టర్ గడాల శ్రీనివాస్ రావు అవినీతిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్**

తల్లాడ జూన్ 30 (విజయం న్యూస్)



హైదరాబాద్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు అవినీతిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని చలో హైదరాబాద్ ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నింగా ప్రగతి భవన్ వద్ద హైదరాబాద్ పోలీసులు అక్రమంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్ దశరథ్ నాయక్ ను అరెస్టు చేసి నారాయణగూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. దశరథ మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలుకు తూట్లు పొడుస్తూ గిరిజన హక్కులను తుంగలో తొక్కుతూ బంధుప్రీతిని చాటుకుంటున్న హెల్త్ డైరెక్టర్ గడాల శ్రీనివాస్ రావు ను వెంటనే పదవి నుంచి తొలగించాలని వారు అన్నారు. లేని ఎడల దశలవారీగా ఉద్యమం చేస్తూ ఈ ప్రబోత్వానికి తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. గడల శ్రీనివాసరావు హెల్త్ డైరెక్టర్ రా (బి.ఆర్.ఎస్) నాయకుడా అని వారు ప్రశ్నించారు. 33 జిల్లాల్లో వారు సేవా కార్యక్రమం చేయకుండా ఒక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సేవా కార్యక్రమం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. వెంటనే నీ పదవికి రాజీనామా చేసి సేవా కార్యక్రమం చేసుకోవలని అని వారు తెలిపారు.



## ఏన్కూరులో ఘనంగా గడల జన్మదిన వేడుకలు

ఏన్కూరు జూన్ 30 (విజయం న్యూస్)

ఏన్కూరు గురుకుల పాఠశాలలో శుక్రవారం జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు కంభంపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్ పంపిణీ చేశారు. కరోనా సమయంలో హెల్త్ డైరెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తూ కరోనాని అరికట్టడంలో తన వంతు కృషి చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి హెల్త్ డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి ఏనుకూరు తెలంగాణ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి కావడం మనందరం ఎంతో గర్వించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి మరింత సేవలు చేయాలని పాఠశాల బృందం కోరారు

# ఆర్టీసీ అధికారులపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పాయం..

## చిత్తశుద్ధి ఉంటే ఖమ్మం సభకు బస్సులను పంపండి

**మణుగూరు జూన్ 30 (విజయం న్యూస్)**

బీఆర్ఎస్ ప్రభుత్వం లిపొంగులేటి శ్రీనన్నలి అనుచరులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మండిపడ్డారు. జూన్ 2న ఖమ్మం నగరంలో రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో పొంగులేటి శ్రీనన్న ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జనాలను తరలించేందుకు ముందస్తుగానే ఆర్టీసీ అధికారులతో సంప్రదించి, ఖమ్మం జనగర్జన సభకు బస్సులకు డీడీలు చలానాలు కట్టి పరిమిషన్లు ఇవ్వమంటే ఆర్టీసీ అధికారులు ప్రభుత్వ ఒత్తిడికి బస్సులు పెట్టక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్టీసీ నష్టాలు పూరించేందుకు ప్రైవేట్ కార్యక్రమాలకు వివాహాలకు బస్సులు అద్దెకిచ్చే ఆర్టీసీ సంస్థ, బహిరంగ సభకు బస్సులను ఇవ్వకపోగా అనేక సాకులు చెబుతున్నారని, ఆర్టీసీ అధికారులకు సంస్థ యొక్క నష్టం నివారణ చర్యలు చేపట్టడంలో చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే టిఆర్ఎస్ సభలు నిర్వహించి ఉంటే వారి ఇష్టానుసారంగా బస్సులను



పంపుతున్నారు బీఆర్ఎస్ పార్టీ దిగజారుడు నీతిమాలిన రాజకీయాలకు పరాకాష్ట అన్నారు, ఈరోజు ఉదయం తమ కార్యకర్తలతో కాంగ్రెస్ నాయకులతో ఆర్టీసీ డిపో ముందు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే పోలీసులు ప్రవర్తించిన తీరు బాధాకరమన్నారు. పోలీసు అధికారులు బిఆర్ఎస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఖమ్మం బహిరంగ సభను పినపాక నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలతో పాల్గొని సభను విజయవంతం చేస్తామని అదేవిధంగా శ్రీనన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జన గర్జన సభకు భారీ సంఖ్యల తరలిరావాలని కోరిన గురజాల గోపి...

**మణుగూరు జూన్ 30 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో గల మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మణుగూరు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ గురిజాల గోపి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. జూలై 2 నాడు ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ విచ్చేయుచున్న సందర్భంగా మణుగూరు మండలం నుండి భారీగా ప్రజలు తరలివచ్చి సభని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురజాల గోపి మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే సభ విజయవంతమై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భయంతో ఈ ప్రభుత్వం బస్సులను ఇవ్వకుండా అడ్డుకుంటుందని. అయినా సరే అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకి తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ ఇంచార్జ్ మాణిక్ ఠాక్రె, మాజీ కేంద్రమంత్రివర్యులు రేణుక చౌదరి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖులు నాయకులు పాల్గొంటారని తెలియజేశారు. ఖమ్మంలో జరిగే ఈ సభ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువస్తుందనిఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు నూరుద్దీన్, జనరల్ సెక్రెటరీ నెలటూరి సతీష్ రాజా, ఉపాధ్యక్షులు బూర్గుల కిరణ్ మోహన్, పులిపాటి పాపారావు, ఎస్ టీ సె ల్ అధ్యక్షులు కిషన్ నాయక్, కొంద్రు ముత్తయ్య, కుంజా రమేష్, వంశీ, పర్సిక వెంకటేశ్వర్లు, యువజన నాయకుడు కొరివి చంద్రశేఖర్, కొమరం సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా..?

### పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి

### సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి

**మణుగూరు జూన్ 30(విజయం న్యూస్)**

ప్రజా సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులు చేయడం ఏమిటని, ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చెప్పే అవకాశం కూడా లేదా ?నియంతృత్వంలో ఉన్నామా..? ప్రజాస్వామ్యంలో ఉన్నామా..? అని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్ 30 నుండి పోడు పట్టాలిస్తామని ప్రభుత్వం ప్రకటించడం అభినందించదగ్గ విషయమే కానీ రాష్ట్రంలో 4 లక్షల పైచిలుకు దరఖాస్తులు 12 లక్షల ఎకరాలకు పైగా పోడు పట్టాల కోసం పెట్టుకోగా 1,50,000 మందికి 4 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 83 వేల దరఖాస్తులు సుమారు 3 లక్షల ఎకరాలకు పట్టాల కోసం పెట్టుకోగా 50 వేల మందికి 1,50,000 ఎకరాలకు మాత్రమే పట్టాలిస్తామని అనడం అన్యాయం అన్నారు. అది కూడా గిరిజనులకు మాత్రమే ఇస్తామంటున్నారని, పట్టాలు ఇచ్చే కార్యక్రమం లో గిరిజనేతర పేదవారైన ఎస్సీ,బీసీ, ఓసి పేదవారి 17వేల మందికి లక్షా అరవై వేల ఎకరాలకు పోడు హక్కులు కల్పించడానికి నిరాకరిస్తున్నారని, వీరంతా అనేక సంవత్సరాలుగా పోడు సాగుపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. వీరే కాకుండా పురాతన ఆదివాసీ గిరిజనులైన గుత్తి కోయలకు కూడా హక్కు పత్రాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని అన్నారు. వీరి జీవనం కూడా అడవి పై ఆధారపడి ఉందన్నారు. వివక్షతను విడనాడి పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమంగా అరెస్ట్ చేసిన ఆదిలక్ష్మిని వెంటనే విడుదల చేయాలి..

### న్యూ డెమోక్రసీ నాయకులు బానోతు ఊక్ల ఆదిలక్ష్మిల అక్రమ అరెస్టులను ఖండించండి

### తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పాలకులు కూడా వ్యవహరించని తీరు తెలంగాణ పాలకులది

### ఐఎఫ్టీయు నాయకుల ఆగ్రహం అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలి

**మణుగూరు జూన్ 30 (విజయం న్యూస్)**

తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఆంధ్ర పాలకులు కూడా ఈ రకంగా మంత్రుల పర్యట సందర్భంగా ఏనాడు నాయకులను ముందస్తు అరెస్టులు చేయ లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చిన్నదానికి తమను ప్రత్యేకించి కెసిఆర్ ను కాపాడిన తెలంగాణ ఉద్యమాన్ని భుజానికి ఎత్తుకొని మోసిన న్యూ డెమోక్రసీ నాయకులను అరెస్టు చేయటం పరిపాటిగా మారిందని మణుగూరు ఏరియా ఐఎఫ్టియు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు, శుక్రవారం ఉదయం స్థానిక ఐ ఎఫ్టీయు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు, రాష్ట్రంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న




11 లక్షల మందికి పైగా రైతులకు పట్టాలిస్తామని నమ్మ పలికిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 4 లక్షల మందికే పట్టాలు పంచుతున్నామని ప్రకటించడం, అందులో భాగంగా జిల్లాలలో ముఖ్యమంత్రి,మంత్రులు పట్టాల పంపిణీ కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమ, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా ఉద్యమకారులను నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల ప్రతి ఒక్కరూ ఖండించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసించాలని ప్రజలను, ప్రజాస్వామిక వాదులను, మేధావులను కోరుతున్నామన్నారు,పోడు సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని , అక్రమంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన తమ నాయకులు బానోత్ ఊక్లా, ఆదిలక్ష్మి మరియు ఇతర నాయకులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు అంగోత్ మంగీ లాల్, సాదనపల్లి రవి, సంతోష్ కుమార్, మితిన్ కుమార్, పి నాగార్జున, కార్తీక్, సాంబ కుమారి ,సాధన పల్లి అవంతిక దేవి, మున్ని తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన జాతీయ బృందం

**ఏన్కూరు జూన్ 30 (విజయం న్యూస్)**



ఖమ్మం జిల్లా జిల్లాలోనే హెల్త్ వెల్ నెస్ సెంటర్ అయిన ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాయమాదారం ఆరోగ్య ఉపకేంద్రాన్ని శుక్రవారం నేషనల్ క్వాలిటీ ఆసూరెన్స్ స్టాండర్డ్ బృందం సందర్శించింది. ఎన్ క్వాస్ సర్టిఫికెట్ కోసం ఎంపిక చేశారు. డాక్టర్ నాగరాజు, డాక్టర్ శివకుమార్ హరి మంత్, ఈ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అన్ని విభాగాల్లోని ఓపి, ఎన్ సి డి, కెసిఆర్ కిట్, ప్రసవాలు, రక్త పరీక్షలు, రికార్డులు, తదితర వాటిపై సమీక్షించారు. శానిటైజేషన్, పరిశుభ్రత, పచ్చదనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలోహన, ఉపేందర్, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రాములు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు గ్రూప్-4 పరీక్ష

**ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ**
**అరగంట కంటే ముందే కేంద్రాలకు రావాలని సూచించిన అధికారులు**
**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**
**పర్యవేక్షణ చేస్తున్న జిల్లా కలెక్టర్, సీపీ**

**ఖమ్మం, జూన్ 29(విజయం న్యూస్):**
నేడు జూలై -1న ఉదయం 10 గంటల నుండి 12-30 గంటల వరకు , మధ్యాహ్నం 2-30 నుంచి 5 గంటల వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -4 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు, హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్షా సెంటర్లకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 9-45 వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2-15 గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అనుమతి ఉంటుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని, అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని రావద్దని, ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటీ ఫోటో ఐ.డి. గుర్తింపు కార్డ్ (ఆధార్ కనర్డ్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ లేదా ఏదేని ఫోటో



గుర్తింపు కార్డు) తీసుకొని రావాలని సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్ పై ఫోటో, సంతకం చెక్ చేసుకోవాలని, హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో గెజిటెడ్ అధికారి ధృవీకరించిన 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రావాలని లేనిపక్షంలో పరీక్షకు హాజరు కాలేరని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 163 పరీక్షా కేంద్రాలలో 49 వేల 781 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్‌లు వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు. అభ్యర్థులు ఓ.ఎం.ఆర్. షీట్ పై సూచనలు చదవాలని, ఓఎంఆర్ బబ్లింగ్ లో ఎలాంటి పొరపాట్లు చేయకూడదని, హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నా పత్రం నెంబర్ సరిగ్గా నమోదు చేయాలని, ప్రశ్న పత్రంలో 150 ప్రశ్నలను సరి చూసుకోవాలని, 150 ప్రశ్నలు లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా హాల్ లో ప్రతి అరగంటకు ఒకసారి బెల్ మోగుతుందని, చివరి 5 నిమిషాలను సూచిస్తూ వార్నింగ్ బెల్ మోగుతుందని, దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ షీట్ పై వైటనర్, ఎరెజర్, వివిధ రకాల ట్యాంపరింగ్ పాల్పడితే ఆ ఓఎంఆర్ షీట్ చెల్లదని, పరిక్షా కేంద్రాల్లో ఇతరులతో మాట్లాడటం, ఇతరులను డిస్టర్బ్ చేయకూడదని, పరీక్ష ముగిసిన తరువాత అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ అప్పజెప్పిన తర్వాత ఎడమచేతి బొటనవేలు థంబ్ ఇంప్రెషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా తెలంగాణ వికాస సమితి పని చేస్తుంది..

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్**

**(ఖమ్మం-విజయం న్యూస్):**
రాజకీయాలకు అతీతంగా తెలంగాణ వికాస సమితి పని చేస్తుందని తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం తెలంగాణ వికాస సమితి ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా దార సత్యానందంను అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తెలంగాణ వికాస సమితి పని చేస్తుంది అన్నారు. తెలంగాణ




పునర్నిర్మాణంలో భాగంగా తెలంగాణ శక్తులు వైపు తెలంగాణ ప్రజలు నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చిత్తశుద్ధితో పని చేసిన ఉద్యమ కారుల తో ఏర్పాటు అయిందే తెలంగాణ వికాస సమితి అన్నారు. ఎమ్మెల్సీ ప్రజా వాగ్గేయకారులు దేశపతి శ్రీనివాస్ అధ్యక్షులుగా తెలంగాణ వికాస సమితి రాష్ట్ర కమిటీ కొనసాగుతుందని ఎర్రోజు వివరించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్నా ప్రజా ఉద్యమ సంస్థ తెలంగాణ వికాస సమితి అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ వికాస సమితి చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా సంస్థ అధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు పై సమీక్ష చేస్తు ప్రజలకు మేలు జరిగే విధంగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిండిగ వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దార సత్యానందం, ప్రధాన కార్యదర్శి కె. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు రాజారావు, సంయుక్త కార్యదర్శి డి. రవీందర్, మిద్దెల మల్లేశం గౌడ్‌లు పాల్గొన్నారు.



## ప్రజా గర్జన సభకు తెల్లం పిలుపు

**ములుగు/నూగురు వెంకటాపురం/జూన్ 30 (విజయం న్యూస్):**
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ సమక్షంలో జూలై 2న చేరుతున్న ముహూర్తాన్ని ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో భారీ స్థాయిలో ప్రజా గర్జన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఆ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పది నియోజకవర్గాలలోని అనుసరులు, అభిమానులు పెద్ద మొత్తంలో పాల్గొనే దిశగా పావులు కదుపుతున్నారు. పొంగులేటి అనుచరుడైన తెల్లం వెంకట్రావు కూడా భద్రాచలం నియోజకవర్గం లో శుక్రవారం పర్యటించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని రహదారుల భవనాల అతిథి గృహంలో తన అనుచరులతో భేటీ అయి చర్చించారు. అనంతరం తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ..ప్రజాగర్జన సభకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న అభిమానులను పెద్ద మొత్తంలో తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తనను ఆదరించి అభిమానించిన వాళ్లను ఎల్లవేళలా వెన్నంటి ఉంటామని భరోసాను కల్పించారు. అధైర్య పడొద్దని, కలత చెందొద్దన్నారు. కష్టాల్లో అండగా నిలిచిన వారిని చిరకాలం వీడబోయేది లేదన్నారు. సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ పుల్లగుమ్మి జగన్మోహన్ రావు, చింతల శీను, రాంబాబు, నాగేశ్వరరావు, పిట్ట సాయిబాబు రెడ్డి, చంటి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను అభినందించిన ఎంఈఓ

**ఏన్కూరు జూన్ 30 (విజయం న్యూస్)**
ఏన్కూరు మండలం తిమ్మారావుపేటలోని ఓం ఆదిత్య గాయత్రి పాఠశాల విద్యార్థులను శుక్రవారం ఎంఈఓ దుగ్గిరాల జయరాజు అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు నవోదయ,గురుకుల, సైనిక పాఠశాలలో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన అభినందన సభలో సీట్లు సాధించిన విద్యార్థులను ఎంఈఓ జయరాజు, గ్రామ పెద్దలు అభినందించారు. వీరితోపాటు ప్రిన్సిపల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ పాఠశాల నుంచి ఎంతోమంది విద్యార్థులు సీట్లు సాధించ డానికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావుకు ఘనస్వాగతం పలికిన చింతనిప్పు కృష్ణ చైతన్య

**(ఖమ్మం-విజయం న్యూస్)**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య,ఆరోగ్య మరియు నీటిపారుదల, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఖమ్మం పర్యటనకు విచ్చేసిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ స్వగృహంకు వచ్చిన సందర్భంగా మంత్రి హరీష్ రావుకు బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి తన్నీరు హరీష్ రావు ను కృష్ణ చైతన్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహూకరించారు.



## జనగర్జనకు తరలి రండి..దళపతి

**ఏన్కూరు జూన్ 30(విజయం న్యూస్)**
ఈ నెల 2న ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభకుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు భారీగా తరలిరావాలని నాచారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ దళపతి భువనేశ్వర్ రాజుకోరారు. ఈ సభలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని తెలిపారు. ఈ సభకురాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క తో పాటు అనేకమంది కాంగ్రెస్ నాయకులు హాజరవుతారని భువనేశ్వర్ రాజు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# గిరిజనుల కంటిలో వెలుగులు

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ లోక్ సభ లీడర్ ,ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు నాయకత్వం లో వేలాది మంది సమక్షంలో భక్త రామదాసు కళా క్షేత్రంలో పార్టీ జయ జయ ధ్వానాల నడుమ కార్యక్రమం ఆద్యంతం ఎంతో సంబరంగా జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం, సత్తుపల్లి, వైరా , ఇల్లందు నియోజక వర్గాలకు చెందిన 77 గ్రామ పంచాయతీలకు చెందిన 6589 మందికి 13139.03 ఎకరాలకు భూ హక్కు పట్టాలు వేదికపై పోడు హక్కుదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోడు భూముల సమస్యను సీఎం కేసీఆర్ ఒక కొలిక్కి తీసుకురావడం తో పాటు రాష్ట్రంలో ఒకే రోజు 4 లక్షల ఎకరాలకు పైగా 1.55 లక్ష లక్షల మందికి పట్టాలు ఇచ్చి చరిత్ర సృష్టించారని నామ అన్నారు. దేశంలోనే ఇదో పెద్ద చరిత్ర అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ ఎత్తున పోడు భూములకు పట్టాలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. సీఎం కేసీఆర్ పోడు సమస్యకు చరమగీతం పాడారని తెలిపారు. తరతరాల పెండింగ్ పోడు భూముల వివాదానికి కేసీఆర్ పట్టాలు ఇచ్చి, పులిస్టాప్ పెట్టారని అన్నారు. ఆ రెండు పార్టీలు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణా పథకాలు అమలు చేయడం చేతకాదు కానీ ఇక్కడకు వచ్చి మాయ, మోసుపు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రం తెలంగాణా అభివృద్ధిని చూసి ఓర్వలేక కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వకపోతే సీఎం కేసీఆర్ సొంతంగా రాష్ట్ర నిధులతో జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు



చేశారని అన్నారు.అందులో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం లలో కూడా మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయని చెప్పారు. ఇలా తెలంగాణా ఆచరిస్తుంటే దేశం అనుసరిస్తుందని నామ తెలిపారు. అక్కడో రకంగా ఇక్కడకు వచ్చి మరో రకంగా మాట్లాడే వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. తనను మంచి మెజార్టీ ఇచ్చి పార్లమెంట్ కు పంపిస్తే అనేక తెలంగాణా సమస్యలపై కేంద్రాన్ని ప్రశ్నించానని, ఎండగట్టానని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, రైతు సమస్యలపైనా, ఫ్రీ కరెంట్ మీటర్లపైనా పార్లమెంట్ సాక్షిగా పోరాడానని పేర్కొన్నారు. రైతు వాడుకునే ఉచిత కరెంట్ కు మీటర్లు పెట్టేందుకు డ్రాఫ్ట్ బిల్లు పెడితే మన నాయకుడు కేసీఆర్ సూచన మేరకు పార్లమెంట్ లో ఆ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు.అన్నింటా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా చేసిన కేసీఆర్ ను రానున్న ఎన్నికల్లో గెలిపించుకుని, మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించుకుందామని నామ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, బాలసాని లక్ష్మీనారాయణ, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నగర మేయర్ నీరజ, బచ్చు విజయ్ కుమార్, నాగరాజు, జిల్లా కలెక్టర్ గౌతమ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఫైనాన్స్ ) రామకృష్ణ, ఐటీడీఏ పీవో గౌతమ్, నగర కమీషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు , తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీల దేవుడు సీఎం కేసీఆర్

పాల్వంచలో జరిగిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు 75 ఏళ్ళు పరిపా లించిన వాళ్ళు పరిష్కరించ లేకపోయిన పోడు భూముల సమస్యను సీఎం కేసీఆర్ దశాబ్దంలోనే పరిష్కరించి, ఆదివాసీల దేవుడయ్యారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సుగుణ గార్డెన్ లో శుక్రవారం జరిగిన పోడు భూముల పంపిణీ కార్యక్ర మంలో మంత్రులు హరీష్ రావు , పువ్వాడ అజయ్ కుమార్ తో కలసి ఎంపీ నామ మాట్లాడారు. తరతరాలుగా పరస్కారానికి నోచుకోని భూ సమస్యను పరిష్కరించడం గొప్ప విషయమని అన్నారు.భూ వివాదాల సందర్భంగా గిరిజనులపై నమోదు చేసిన కేసులను కూడా ఎత్తివేయాలని హరీష్ రావును కోరడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లడం జరిగిందన్నారు. ఏళ్లుగా పరిస్కారం కానీ సమస్యను కేవలం దశాబ్దంలోనే పరిష్కరించిన అద్భుత నాయకుడు,, పాలకుడు కేసీఆర్ అని అన్నారు.గత పాలకులు ఆదివాసీలను, గిరిజనులను ఓట్లు పొందేందుకే వాడుకున్నారని, కానీ సీఎం కేసీఆర్ అందుకు భిన్నంగా ఆలోచించి, గిరిజనులకు భూమిపై



హక్కు కల్పించిన ఘనుడని అన్నారు. దాదాపు 80 లక్షల కోట్ల విలువైన భూమిని పేదలకు పంచడం చరిత్ర అన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికత నిర్ణయం వల్ల ఈ రోజు రాష్ట్రంలో 4 లక్షల పైగా ఎకరాలను 1.55 మందికి పట్టాలు అందజేయడం చరిత్రలో మిగిలిపోతుంద న్నారు.పట్టాలు పొందిన గిరిజన బిడ్డలకు భూమిపై హక్కు లభించి, ఇక నుంచి రైతు బంధు, ఉచిత కరెంట్ ,రుణాలు కూడా వస్తాయన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవాలంటే గిరిజన, బడుగు బలహీన వర్గాలను అదుకోవాల న్నారు.తనను మంచి మెజార్టీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపితే గిరిజనుల సమ స్యలను, పోడు, 1/70 యాక్టు తదితర సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించి, కేంద్రం దృష్టికి తీసికెళ్లడం జరిగిందని, కానీ మొండి కేంద్ర ప్రభుత్వం గిరిజన,పేద, బడుగు వర్గాల ను పట్టించుకోలే దన్నారు. కేంద్రంలో గిరిజన, పేద, బడుగు, బలహీన వర్గాల వ్యతిరేక ప్రభుత్వం ఉంద న్నారు. ఎన్నికలప్పుడు వచ్చి మాయ, మోసపు మాటలు చెప్పే వారిని నమ్మవద్దని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు.

### వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని, సీఎం అయ్యేది కేసీఆరే నని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సీఎం నామ హ్యాట్రిక్కొట్టడం ఖాయమని అన్నారు.రాబోయే కాలంలో కేసీఆర్ కు అండగా ఉండి, మంచి మెజార్టీతో గెలిపించు కోవాలని నామ నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ,ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వెంకటేశ్వరావు హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, దిండిగాల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఆర్జేసీ కృష్ణ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఫైనాన్స్) రామకృష్ణ ,కలెక్టర్ అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్, జిల్లా ఎస్పీ వినీత్ , డీఎఫ్ఓ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయండి



### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**తల్లాడ జూన్30 (విజయం న్యూస్)**

పొంగులేటి శ్రీనన్న కాంగ్రెస్ పార్టీలో చేరిక నేపథ్యంలో జూలై 2వ తారీఖున జరిగే తెలంగాణ జనగర్జన మహాసభను జయప్రదం చేయవలసిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శు క్రవారం పండితాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చి ఆదుకుంటున్న జనహృదయనేత పొంగులేటి శ్రీనన్న ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబ పాలనను గద్దె దించాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా పార్టీ పెద్దలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారని,, వారి సమక్షంలో పొంగులేటి శ్రీనన్న తో పాటు అభిమానులు, భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో. చేరుతున్నారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని, చిన్నపాటి కార్యకర్త నుండి పెద్ద నాయకులకు ప్రాతినిధ్యం ఉంటుందని, ఇతర పార్టీలలో లాగా పక్షపాత ధోరణి ఉండదని, నిజమైన ప్రజాస్వామ్యం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటుందని అభిప్రాయపడ్డారు. పొంగులేటి శ్రీనన్న ఆదేశాల మేరకు కామేపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కార్యకర్తల్ని కలుపుకొని జన సమీకరణ చేసి దాదాపు 15 వేల మందిని జనగర్జన సభకు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు భానోతు నరసింహా నాయక్, శీలం పుల్లయ్య, తొండల ముత్తయ్య, మేకల మహేష్ బాబు, బండి ఉపేందర్, పాటిబండ్ల ప్రసాద్, మొగిలి శ్రీను, దొడ్డ నాగేశ్వరరావు, బానోతు లక్ష్మానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఎస్టీ కమిషన్‌లో సింగరేణి అధికారులు భూనిర్వాసితుల సమావేశం

**(ఇల్లెందు-విజయం న్యూస్)**



జీవో ఎంఎస్ నెంబర్ 34 ప్రకారం సింగరేణి భూ నిర్వాసి తులకు ఉద్యోగాలు కల్పించాలని కొందరు భూనిర్వాసితులు ఇల్లం దు జేకే 5 ఓపెన్ కాస్ట్ ఆర్ అండ్ ఆర్ కాలని నుండి ఢిల్లీలో ఉన్న టువంటి జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. నిర్వాసితుల సమస్యలపై స్పంది ంచిన కమిషన్ శుక్రవారం సింగరేణి అధికారులతో ఢిల్లీలోని జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. నిర్వాసితుల తరఫున మహాశక్తి ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మాలోతు దిలీప్ కుమార్ తమ వాదనలు వినిపిస్తూ ఆర్ అండ్ ఆర్ పాలసీలోని కుటుంబం నిర్వచనం ప్రకారం ప్రాజెక్టులోని అన్నీ కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని కమిషన్ను కోరారు.సింగరేణి తరపున డైరెక్టర్ బలరాం ఐ ఆర్ ఎస్ తమ వాదనలను వినిపిస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించామని, ప్రత్యేక కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించలేమని తెలిపారు. ఇరు వాదనలు విన్న కమిషన్ నెంబర్ అనంత నాయక్ గారు కుటుంబం అనగా కచ్చితమైన నిర్వచనం ఏంటో నెల రోజుల్లోగా తెలియజేయాలని డైరెక్టర్ బలరాంకు ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రాజెక్టులో ఎన్ని కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చారో ఆ సమాచారాన్ని కమిషన్కు తెలియజేయాలని మాలోత్ దిలీప్ కుమార్ ను కమిషన్ వారు ఆదేశించారు. ఈ సమావేశంలో జిఎం బసవయ్య, నిర్వాస్తులు ఇర్పా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి పట్టిన పీడ విరగడైంది

- శకుని పాత్రలు వెళ్లిపోయాయి
- పొంగులేటి పై విరుచుకపడ్డా మంత్రి హరీష్ రావు
- వెన్నుపోటు దారులు వెళ్లిపోయారంటు ఘాటు వ్యాఖ్యలు చేసిన మంత్రి హరీష్ రావు
- పోడు రైతులకు రైతు బంధు, ఉచిత విద్యుత్..
- ఖమ్మం జిల్లాలో పట్టాల పంపిణీ సభలో మంత్రి హరీష్ రావు ప్రకటన
- పోడుదారులకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు హరీష్ రావు, పువ్వాడ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కొందరు నాయకులు పార్టీ నుంచి వెళ్లిపోవడం బీఆర్ఎస్ పార్టీకి పట్టిన పీడ విరగడైందని, శకుని పాత్రలు వెళ్లిపోతున్నాయని, అందుకు చాలా సంతోషంగా ఉన్నామని రాష్ట్ర అర్థిక శాఖ, వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఉద్దేశించి మంత్రి తన్నీరు హరీష్ మండిపడ్డారు. పార్టీలో ఉంటూ పార్టీ నాయకుల ఓటమికి ప్రయత్నం చేసిన వెన్నుపోటు దారులు పార్టీలో నుంచి వెళ్లిపోవడం కంటే సంతోషమేముందన్నారు. ఒక్కడు పోతే వందమందిని తయారు చేసే దమ్మున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని



కొనియాడారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణి చేసిన రైతులకు ఇక నుండి రైతు బంధు, ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తించే విధంగా ముఖ్యమంత్రి కేసీఅర్ నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రకటించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రం భక్త రామదాసు కళాక్షేత్రంలో అర్హులైన 6589 మందికి గాను 13,139.05 ఎకరాలకు పోడు రైతులకు పట్టాలను మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ పంపిణీ చేశారు. తొలుత నిన్న అకాల మరణం చెందిన వేద సాయి చంద్ మృతి పట్ల మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఖమ్మం, సత్తుపల్లి, వైరా, ఇల్లందు నియోజకవర్గాల పరిధిలోని 77 గ్రామ పంచాయతీలు, 9 మండలాల పరిధిలో ఉన్న 6589 మంది పోడు రైతులకు గాను 13,139.04 ఎకరాలు పోడు రైతులకు పాస్ పుస్తకాలను మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఖమ్మం జిల్లాలో పార్టీకి పట్టిన పీడ విరగడ అయ్యిందని, శకుని పాత్రలు వెళ్లిపోయాయని అన్నారు. పార్టీలో ఇంత కాలం ఉన్న పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే వాళ్ళు వెళ్లి పోయారంటు విమర్శలు గుప్పించారు. మాకు వద్దు అనీ పక్కనపెట్టిన అలాంటి వాళ్ళను కాంగ్రెస్ తీసుకుంటున్నదని, అరాచక వాధి అని అన్నోల్లను ఇప్పుడు అదే పార్టీలో భట్టి చేర్చుకుంటున్నాడని విమర్శించారు. ఇంతక ముందు ఒకటి గెలిచిన తొమ్మిది ఓడినం, ఈసారి ఖమ్మంలో పదికి తొమ్మిది స్థానాలు గెలుస్తామన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో ఆసరా రూ.2000/4000 వేలు ఇస్తున్న రాష్ట్రం ఉందా..? కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో రైతుబంధు, రైతుబీమా పథకాలు ఇస్తున్న రాష్ట్రం ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మీ అమలు జరుగుతుంది.. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నారని చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులాంటిది కట్టారా.. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కేసీఆర్ కిట్లు ఇస్తున్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలోనైన తెలంగాణలో అమలవుతున్న ఏ ఒక్క పథకమైన అమలవుతుందా.. కాంగ్రెస్ పాలనలో రైతన్నలు కరెంటు కోసం సబ్ స్టేషన్ల ముందు ధర్నాలు చేయలేదా దమ్ముంటే చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో నేతన్నలు ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యలు లేవా ఖమ్మం వస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. వారి వెంట స్పెషల్ సీఎస్ రామకృష్ణ రావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్సీ రాములు నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, ఐటీడీవో పీఏ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వర రావు, కార్పొరేటర్ లు, మాజీ ఎమ్మెల్యేలు మధన్ లాల్, బానోత్ చంద్రావతి, అధికారులు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై కదంతొక్కిన ఎర్రజెండా..



**ములుగు/నూగురు వెంకటాపురం/జూన్ 30 (విజయం న్యూస్):**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎర్రజెండా పార్టీ ముందడుగు వేసింది. వెంకటాపురం మండలంలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, రాస్తారోకో శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. చిత్తశుద్ధితో ప్రజా సమస్యలను పరిష్కరించే సమాలోచనలు చేయాలన్నారు. బీసీ బందును నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకానికి ఆంక్షలు విధించడం సరికాదన్నారు. గృహ నిర్మాణానికి ఆర్థిక మూల్యాన్ని పెంచాలని, దళిత బంధు అర్హులకే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన ప్రతి గిరిజనుడికి పోడు పట్టాలు ఇవ్వాలని, తునికాకు బోనస్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ అంటి నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘం,గిరిజన సంఘాల నాయకులు కారం పుల్ల య్య,గ్యానం వాసు, వంక రాములు,కట్ల నరసింహాచారి, పర్షిక రాంబాబు, ఎన్నమల్ల హర్షవర్ధన్, గుండుమల్ల ప్రసాదు, చిట్టి ఆదినారాయణ, సత్యం, మాణిక్యం, తోట నాగేశ్వరరావు, కృష్ణ, చిరంజీవి, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# జనగర్జనే రేపు విజయగర్జన

**5లక్షల మందితో బహిరంగసభ**
**కదంతొక్కుతూ కదలిరండి**
**బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికే**
**ఈ పీపుల్స్ మార్చ్ పాదయాత్ర**
**పొన్నెకల్లు వద్ద పైలాన్ ను**
**ప్రారంభించిన భట్టి విక్రమార్క**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)



జులై 2న ఖమ్మంలో తెలంగాణ జనగర్జనే రేపు రాబోయే ప్రభుత్వానికి నాంది అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామానికి చేరుకున్న సందర్భంగా పీపుల్స్ మార్చ్ పైలాన్ ను మాజీ పీసీసీ అధ్యక్షులు విహెచ్ హనుమంతరావు, ప్రజా పార్టీ అధ్యక్షులు గద్దర్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, మహమ్మద్ జావిద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బెల్లయ్య నాయక్, ఓయూజేఏసీ విద్యార్థి సంఘం చైర్మన్ లోకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాలు చుట్టేసి ఖమ్మంలో జులై 02న జన గర్జన బహిరంగ సభ నాటికి 109 రోజుల్లో 1360 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో జూలై 02న నిర్వహించే రాహుల్ గాంధీ జనగర్జన సభకు ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించిన, కాంగ్రెస్ కార్యకర్తలు కదం తొక్కుతూ కదిలి రావడం ఖాయం. లక్షల మందితో సభ విజయవంతం అవుతుంది. బహిరంగ సభకు వాహనాలు ఇవ్వకుండా వాటి యజమానులను అధికారులతో బెదిరింపులకు బిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడటాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాని తెలిపారు. అధికారాన్ని ప్రయోగించి బెదిరింపులకు పాల్పడి వాహనాలు రాకుండా అడ్డుకుంటారేమో కానీ మా కాంగ్రెస్ కార్యకర్తలకు కాళ్లు ఉన్నాయి పాదయాత్రగా వచ్చే లక్షల మంది కార్యకర్తలను అడ్డుకోవడం ఈ ప్రభుత్వంతో కాదన్నారు.